నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com

పుస్తె మట్టెల వితరణ



పుస్తెమట్టెలు వితరణ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని చలిమెల నవ్య వివాహానికి పుస్తెమట్టెలను గురు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ అధినేత కె గురువేందర్ రెడ్డి బుధవారం వితరణ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చెలిమిల లక్ష్మీ అశోక్ కుమార్‌ల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గురు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో వితరణ చేసినట్లు ఆయన తెలిపారు. ఒక పేద జంటకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఓడిపోక సత్యనారాయణ, రోటరీ కోశాధికారి సర్పం హరి తదితరులు పాల్గొన్నారు.

బాలరత్న పురస్కారం అందుకున్న శ్రీనిధి



పురస్కారం అందుకుంటున్న శ్రీనిధి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదవుతున్న శ్రీనిధి 2024 సంవత్సరానికి గాను, జాతీయస్థాయిలో "బాలరత్న" పురస్కారం అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఈ పోటీలను కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు నిర్వహిం చారని, అవార్డును మంగళవారం హైదరాబాద్ లోని శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో, తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్టర్ గౌరీ శంకర్, హైకోర్టు అడ్వకేట్ విజయ బాబు చేతుల మీదుగా విద్యార్థిని అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనిధిని అభినందించారు.

భవిత తీర్చేది గ్రంథాలయాలే

- ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ
- గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించిన 200 మందికి సన్మానం



స్థానిక గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం, మెమెంటో అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

యువతకు భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంథాలయాలు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ సమకూర్చినట్టు తెలిపారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో గ్రంథాలయాల్లో యువతకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ సమకూర్తున్నమని తెలిపారు. యువత ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఉద్యోగ అవకాశాలను సంపాదించాలన్నారు. అదనంగా అవసరమైన భవన నిర్మాణానికి, ఇతర నిధుల కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లాలోని గ్రంథాలయాలకు స్వంత భవనాలు, వైఫై, పుస్తకాలు, సౌకర్యాలకు కల్పించేందుకు చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు పోటీ పరీక్షలు నిర్వహించి 51,000 ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు. ఉపాధ్యాయ, పోలీసు, మెడికల్ తదితర శాఖల్లో నియామకాలు చేపట్టామని తెలిపారు. రూ. 120 కోట్లతో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ లో భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు సాధించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.. గత వారం రోజుల నుండి గ్రంథాలయ వారోత్సవాల నిర్వహించుకుంటున్నామని రంగోలి, వ్యాస రచన, మెహందీ, చిత్ర లేఖనం వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించినట్టు తెలిపారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల నుండి జరుగుతున్న వారోత్సవాలలో 25 స్కూళ్ల పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ పోటీలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ఉద్యోగ నియామకాల్లో 200 మందికి ఉద్యోగాలు వచ్చాయని, వారందరూ ఈ గ్రంథాలయాల్లో చదువుకున్నవారు అని తెలిపారు. దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేశామని, వై ఫై సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి వంటి గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి స్వంత భవనాలను ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. తొలుత పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం 200 మంది ఉద్యోగాలు పొందిన వారిని శాలువా, మెమెంటోలతో సత్కరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి ఎస్పీ నాగేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయాల పాఠకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్రను జయప్రదం చేయాలి

- యాత్రను ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



జెండా ఊపి రథయాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్

రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 07వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో 12 మంది సభ్యులతో కూడిన కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు

- రైతులకు సూచించిన ఏవోలు
- నవతెలంగాణ కథనం నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వానకాలం వరి కోతలు కోయడం అయిన తర్వాత వరి కొయ్యలను కాల్చివేయ కూడదని, దీనివల్ల రైతులకు మేలు చేసే మిత్ర పురుగులు నశించడమే కాకుండా భూమి సారవంతం కూడా దెబ్బతింటుందని మండల వ్యవసాయాధికారి మహమ్మద్ నదీముద్దీన్ తెలిపారు. 'నిప్పుతో ముప్పు' శీర్షికన వరి కొయ్యలు కాల్చివేతతో కలిగే అనర్థాలపై నవతెలంగాణలో ఈ నెల 16వ తేదీనా కథనం ప్రచురించిన విషయం విధితమే. రైతులకు అవగాహన కల్పిస్తేనే మార్పు వచ్చే అవకాశం ఉందని పేర్కొనడంతో వ్యవసాయశాఖ స్పందించింది. ఇది వరకే కొయ్యలకు నిప్పు పెట్టడంతో కలిగే అనర్థాలు, కలియ దున్నడంతో వచ్చే లాభాలను తెలియజేస్తూ జిల్లా వ్యవసాయాధికారి నోట్ విడుదల చేయగా.. మండలాల్లో వ్యవసాయాధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెలుట్లపేట గ్రామ రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వారి వారి పొలాల్లోని వరికోయలను కాల్చివేయకుండా భూమిలో కలియదున్నాలని, దీనివలన భూమి సాంద్రత పెరుగుతుందని సూచించారు. దీనివలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సందేశాలున్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు గణపతి, ఎల్లప్ప,హనుమన్లు, గాండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు చేపట్టాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్



ఆర్టీసీ డిపో వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిజామాబాద్ డిపో వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు. 2019 డిసెంబర్ నుండి ఆర్‌టీసి కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టిసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రతా పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బిఎస్, ఎస్బిటీ ట్రస్ట్‌లకు కార్మిక సంఘాల ప్రతినిధిల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు విధించిందని, కార్మికుల నుంచి ప్రత్యేకంగా చేయడం ద్వారా ఆర్టీసిని తమ ఇష్టారాజ్యంగా నడవడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు, డిపో మేనేజరు నుండి పై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. పని గంటలు, పని వేళలు, పని భారాలు విపరీతంగా పెంచినట్టు తెలిపారు. 'వారంలో ఆరు రోజుల పాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేయిస్తున్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్, డబుల్ డ్యూటీ చేయాలని, ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ వేయమని బలవంతం చేస్తున్నారు. మహిళలను కూడా మినహాయించడం లేదు. పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తునారు. కొంతమంది కార్మికులు డబుల్ డ్యూటీలు చేయడం లేదని, నెలకు 4 డబుల్ డ్యూటీలు ఖచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని, వారిపై చర్యలు తీసుకుంటామని, పర్మినెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేసారు. ఇదే తరహాలో అనేకమంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు. అత్యవసరమైన పరిస్థితులలో కూడా ఒక్క రోజు సెలవు పొందడం గగనంగా వుంది. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత, అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరికాదు. తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని' డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టిసిలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 11నెలలు పూర్తయినా ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదని తెలిపారు. పైగా గత ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నిమమించాలని ఆర్టీసిని ఆదేశించిడం ద్వారా ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశ్యం తమకు లేదని చెప్పకనే చెప్పిందని విమర్శించారు. 11 నెలలు గడిచినా రవాణ మంత్రి కానీ, ఆర్టిసి యమాజన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్క సారి కూడా సమావేశం నిర్వహించలేదని తెలిపారు. అందుకనే ఆర్టిసి కార్మకులకు అండగా జిల్లా కార్మిక వర్గం నిలబడాలని సిఐటియు పిలుపునిస్తున్నది సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు కృష్ణ, పండరి, బుజ్జి విట్టల్, ఉదయ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక పాయింట్ వద్ద రైతుల ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని సిద్ధాపూర్ ఇసుక పాయింట్ వద్ద బుధవారం రైతులు ఆందోళన చేపట్టారు. మంజీరా నది నుంచి ఇసుక రవాణా చేసే ప్రాంతంలోని చుట్టుపక్కల రైతులకు సంబంధించిన పైపు లైన్ లకు, తమ వ్యవసాయ భూములకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పొలాలకు నీటి సరఫరా చేసే పైపులైన్‌లకు ఇసుక ట్రాక్టర్లు ఇష్టరీతిన తోలడం వలన పైప్ లైన్ లు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని వాపోయారు. బోధన్ తహశీల్దార్ విట్టల్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్లామని రైతులు తెలిపారు. ఇసుక ట్రాక్టర్ ల వలన రైతులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైపు లైన్ల ధ్వంసానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. కాగా సమాచారం అందుకున్న సబ్‌కలెక్టర్ వికాస్ మహత, తహసీల్దార్ విఠల్, రూరల్ సీఐ అక్కడికి చేరుకొని రైతులను సముదాయించడంతో వారు ఆందోళన విరమించారు.

బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

- జిల్లా జడ్జి కుంచాల సునీత



మెమోంటో అందజేత


నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ సమావేశ మందిరంలో బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పాటుపడాలని అన్నారు. పిల్లలు అన్ని హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని బాల్యం అంటే వారి శారీరక మానసిక అపరి పక్వత సమయంలో పిల్లలకు రక్షణ సంరక్షణ, చట్టపరమైన రక్షణ చాలా అవసరం బాలల హక్కుల్లో భాగంగా జీవించే హక్కు ,గుర్తింపు, అభివృద్ధి ,విద్య వినోదం అన్ని రంగాలలో వారికి తోడ్పాటు అందించాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా, హింస, బాల కార్మికులుగా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. బాలలపై వేధింపులను అరికట్టడానికి రక్షణ కవచంగా పనిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా మహిళా కమిషన్ సభ్యులు సుదం లక్ష్మి మాట్లాడుతూ.. అమ్మాయిలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం తరపున అందించే ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, లైంగిక వేధింపులు గురి కాకుండా చూడాలని కోరారు. క్రీడలు చదువు సాంకేతిక రంగాలలో అమ్మాయిలు ముందంజలో ఉన్నారని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ బి మాట్లాడుతూ.. జిల్లాల్లో ఆరు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఉన్నాయని ఇందులోనీ పిల్లలను వారం రోజులపాటు ఆట పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మానవతా సదన్, బాలసదనం పిల్లల సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సాధికారిక సంస్థ కార్యదర్శి పద్మావతి,డీసీపీ బసవ రెడ్డి, డిసిపిఓ చైతన్యకుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజేందర్, స్నేహ సొసైటీ సిద్దయ్య,సాధన ఎన్జీవో కోఆర్డినేటర్ మధు,డిసిపియు చైల్డ్ లైన్ సిబ్బంది, గుమ్మడి ఫౌండేషన్ సదానంద రెడ్డి ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల వివరాలు ఎంట్రీ చేయాలి

- జిల్లా మార్కెటింగ్ డీపీఎం రమేష్ బాబు



ధాన్యం కొనుగోలు తీరు పరిశీలిస్తున్న డీపీఎం రమేశ్‌బాబు

నవతెలంగాణ-లింగంపేట్

కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి దాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతు వివరాలు ట్యాప్ ఎంట్రీ చేయాలని జిల్లా మార్కెటింగ్ డిపిఎం రమేష్ బాబు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. బుధవారం లింగంపేట మండలంలోని ముస్తాపూర్, భవానిపేట్, పోల్కంపేట్, కన్నపూర్, సంధ్యా నాయక్ తండాలో వరి కొనుగోలు కేంద్రలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. తేమ 17 శాతం లోపు ఉన్నట్లయితే వెంటనే తూకం వేయాలన్నారు. ధాన్యం తూకం వేసిన వెంటనే రైతు పేరు ట్యాబ్‌లో నమోదు చేస్తే వారి ఖాతాల్లో ధాన్యం డబ్బులు పడతాయని తెలిపారు. తూకంలో ఇబ్బంది కలిగినట్లయితే అదనంగా హమాలీలను ఏర్పాటు చేసుకొని తూకం వేగవంతంగా చేపట్టాలన్నారు. నిర్వాహకులకు పలు సూచనలు సూచించారు. కార్యక్రమంలో ఏ పి యమ్ శ్రీనివాస్, సీసీ మెహర్, గంగరాజు, శ్రావణ్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ ఆధారంగా పదవులు

- ఇంటర్వ్యూ పద్ధతిలో ఏఎంసీ చైర్మన్‌ల ఎంపిక పట్ల ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావ్‌ను అభినందించిన మంత్రి



మద్నూర్ మార్కెట్ చైర్మన్‌గా ఎంపికైన సౌజన్యను సన్మానిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం/మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం, బిచ్కుంద, మద్నూర్ మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులకు ఇంటర్వ్యూ ప్రాతిపదికన స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎంపిక చేసిన విధానాన్ని రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. బుధవారం రాష్ట్ర రాజధానిలోని మినిస్టర్ క్వాటర్స్‌లో చైర్మన్‌లు, ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్వ్యూ పద్ధతిన మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులకు నాయకుల ఎంపిక చేసిన విధానాన్ని ప్రశంసించారు. నియోజకవర్గం లోని మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయ కుల సమక్షంలో మార్కెట్ కమిటీల ఆశావా హులందరి సమక్షంలో విడివిడిగా కొన్ని ప్రశ్నలతో ఇంటర్వ్యూ చేసి సరియైన సమాధానాలతో ఎక్కువ మార్కులు సాధించిన వారినే చైర్మన్ పదవులకు అత్యంత పారదర్శకంగా మార్కెట్ కమిటీలను ఎంపిక చేసిన విధానాన్ని మంత్రికి వివరించడంతో ఆయన అభినందిం చారు. అనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి నిరుపేద కుటుంబానికి చెందిన విద్యా వంతురాలు సౌజన్య ఇంటర్వ్యూ విధానంలో అగ్రగామిక నిలిచి చైర్మన్ పదవి సాధించినట్లు మంత్రికి తెలపడంతో ఆయన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసి నాయకులు

మద్నూర్ : రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఆధ్వర్యంలో మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మద్నూర్ సింగిల్విండో చైర్మన్ పటేల్, కాబోయే హనుమాన్ టెంపుల్ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, స్వామి, నాగేష్ పటేల్, అమూల్ తదితరులు పాల్గొన్నారు. మంత్రికి మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్వర్ బొకేను అందజేస్తూ అభినందనలు తెలియజేశారు.



మంత్రికి పుష్పగుచ్చం అందజేస్తున్న మద్నూర్ మండల నాయకులు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోగల ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్.జీవన్ రావు (రిటైర్డ్ పోలీసాధికారి) హాజరయ్యారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు పి. బుగ్గారెడ్డి గ్రంథాలయాధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టెం.మధు సహాయ గ్రంథపాలకులు అధ్యక్షతన వహించారు. సిబ్బంది స్వామి, గంగారం, పాఠకులు పాల్గొన్నారు.



నివాళ్లుఅర్పిస్తున్న పలువురు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 5,6 7 వ తరగతి విద్యార్థులకు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడ్ అనిమిష్యాన్ ముక్త్ భారత్ ఆధ్వర్యంలో డాక్టర్ అసన్ అలీ ఉచిత వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు గుండె, రక్త పరీక్షలు చేశారు. విద్యార్థులకు రక్తంలో హిమాగ్లోబిన్ తక్కువ ఉన్నవారికి మందులను అందించారు. ఇతర ఆరోగ్య పరమైన సమస్యలున్న విద్యార్థులను ప్రభుత్వ దవాఖానకు సిపారసు చేశారు. కార్యక్రమంలో వైద్యులు వసంత,సునీతా వైష్ణవి, ఆశ వర్కర్ శ్యామల, సిఆర్పి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

దండు శేఖర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ వ్యక్తి దాడి చేయడంతో గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్‌ను నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ దాడి దురదృష్టకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దండు శేఖర్ను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆందోళన చెంద వద్దని భరోసా కల్పించారు.

వాలీబాల్, నెట్ వితరణ



విద్యార్థులకు నెట్ అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 రోజుల నుండి జరుగుతున్న శీతాకాలపు వాలీబాల్ కోచింగ్ క్యాంప్‌కు స్థానిక వ్యాపారి చింత ప్రదీప్ వాలీబాల్ నెట్, వాలీబాల్స్ వితరణ చేశారు. వాలీబాల్ క్యాంపులో నెట్, వాలీబాల్స్ కొరత ఉంది అని తెలుసుకొని స్వయంగా తనకు తాను ముందుకు వచ్చి వాలీబాల్స్, వాలీబాల్ నెట్ వితరణ చేశారు. బుధవారం ఉదయం శిక్షణ క్యాంపులో విద్యార్థులకు అందజేశారు. వాలీబాల్ నెట్, వాలీబాల్స్ వితరణ చేసిన చింత ప్రదీప్ కమ్మర్‌పల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వాలీబాల్ సంఘం అధ్యక్షుడు అజారుద్దీన్, ఉపాధ్యక్షుడు రంజిత్, కార్యదర్శి వంశీ, టీమ్ మెంటార్ కిరణ్, సలహాదారు బాల్‌కుమార్, శిక్షకులు ఉట్నూరి చైతన్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, పిల్లమరి సుధాకర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలం లోని తడపాకల్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ నాయకులు మాట్లాడుతూ... గ్రామానికి చెందిన ఆరెపల్లి ఆశన్నకు 57 వేలు, సుద్దాల ఆశన్నకు 25 వేల రూపాయలు చెక్కుల రూపంలో రావడంతో వాటిని బాధితులకు అందించామని తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషిచేసిన పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జింక అనిల్, దాసరి అశోక్, లోలం రాజు , బడిగిరి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- తహసిల్దార్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్



సర్వేను పరిశీలిస్తున్న తహసిల్దార్ రమేష్

సమగ్ర ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఆలూర్ తాసిల్దార్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి కుటుంబం సర్వేను సమగ్రంగా నిర్వహించి తప్పులు దొర్లకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఇప్పటి వరకు ఆలూర్ మండల కేంద్రంలో 94శాతం కుటుంబాల సర్వే పూర్తి అయినందున మిగిలిన సర్వేను ఒకటి రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు దగ్గరుండి వారికి సలహాలు, సూచనలు ఇస్తూ లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. వివరాలన్నీ డాటా ఎంట్రీ చేయవలసి ఉన్నందున తప్పులు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్యూమరేటర్లకు తెలిపామన్నారు. సర్వే వివరాలు నమోదు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రఫీక్, పంచాయతీ సెక్రెటరీ రాజలింగం, కారోబర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడీల స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు కార్యాలయం లో జరిగిన అంగన్వాడీ జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా అంగన్వాడీ సమస్యలపైన చర్చించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించినప్పటికీ వేతనాలను మాత్రం ఐదు నెలలుగా బకాయిలు పెట్టటం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా బకాయి వేతనాలను విడుదల చేయటంతో పాటు మినీ అంగన్వాడి కేంద్రాల్లో ఆయాలను నియమించాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాటివిటీ పెన్షన్ చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎనిమిది నెలలుగా అంగన్వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు టీచర్లను మానసికంగా వేధిస్తున్నారని, కూరగాయల బిల్లులు బకాయిలు ఉన్నాయని, సెంటర్కు సరఫరా చేసే బియ్యం కొలతలకు అనుగుణంగా ఇవ్వటం లేదని తెలిపారు. కొంతకాలంగా అంగన్వాడీ కేంద్రాలకు రిపోర్టు రిజిస్టర్లు ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్లే ప్రతి నెల జిరాక్సులు తీసుకొని రిపోర్టులు రాసి ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ఈవెంట్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించటం లేదని, ఫలితంగా ప్రతి అంగన్వాడీ టీచర్లు సంవత్సరానికి 2000 రూపాయలకు పైగా నష్టపోతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పోపు సామాన్లు సరిగా ఉండటం లేదని వీటిని సరి చేయాల్సిన ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోవడంతో అంగన్వాడీ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని రికార్డులను అందించాలని బియ్యం పోపు సామాన్లు సరిపడా నాణ్యతతో కూడినవి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, ఈ స్వర్ణ, చంద్రకళ, వాణి, యమునా, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

బోనస్‌పై మాటమార్చడం రైతులను వంచించడమే

- రాష్ట్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల వడ్లకు(దొడ్డు,సన్నాలు) క్వింటా లుకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం, దొడ్డు వడ్లకు ఇవ్వమని మాట మార్చడం రైతులను వచించడమేనని రాష్ట్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

ఈ మేరకు బుధవారం వేల్పూర్‌లోని తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం అని ఆర్భాటంగా చెబుతున్నా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగలేదన్నారు. ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టడానికే ధాన్యం కొనుగోలు చేయడంలో ఉద్దేశ్యపూర్వకంగానే జాప్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో జాప్యం చేయడంవల్ల విధిలేక రైతులు వడ్లను ప్రవేట్ దళారులకు అమ్మి నష్టపోతున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర ఏ రైతు ఎన్ని ఎకరాల్లో వరి పండించారో లెక్కలు ఉంటాయన్నారు. ప్రభుత్వం చేసిన జాప్యంవల్ల ఇదివరకే ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకున్న రైతులకు దొడ్లకు, సన్నాలకు వ్యవసాయ శాఖలో ఉన్న లెక్కల ప్రకారం ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున లెక్క కట్టి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో తీసుకుంటున్న దొడ్డు వడ్లకు కూడా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని, లేకపోతే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసంపై రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పడుతుందని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మురికి కాలువలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాం నగర్ కాలనీకి చెందిన కామ్రే కపిల్ (38), లేబర్ గా పనులు చేస్తారు. మంగళవారం రాత్రి వర్ని చౌరస్తా లోని కల్లు బట్టి వద్ద మద్యం సేవించాడు. అనంతరం పక్కనే ఉన్న మురికి కాలువలో మూత్ర విసర్జన కోసం వెళ్ళగా అందులో పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

కేసీఆర్, వేముల చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని వన్నెల్ (బి) గ్రామం నుంచి కొత్తపల్లి రోడ్డు వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం బిటి రోడ్డు కొరకు కోటి రూపాయల వ్యయంతో మాజీ మంత్రి, బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేశారు. ప్రస్తుతం బిటి రోడ్డు పనులు పూర్తి అయినందున బుధవారం వన్నెల్ (బి) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చిత్ర పాటలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకొని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వన్నెల్ బి గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ చారి, పన్నాల గంగారెడ్డి, రేంజర్ల సాయన్న, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ టౌన్ అధ్యక్షులు సిరికంటి సాగర్ యాదవ్, కన్న పోశెట్టి, ఫయాజ్ అలీ, ప్రసాద్ గౌడ్, ధర్మాయి రాజేందర్, సుభాష్, గడ్డం మహేష్, రాజా గంగారాం, బక్కూరి రాజేశ్వర్, కాల గంగారాం, ద్యావతి రవి, మగ్గిడి రాయదాసు, దేవేందర్, భూమేశ్వర్, కృష్ణ మూర్తి, సాయిరెడ్డి, చిన్న రెడ్డి, తెడ్డు చెక్రీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇటీవల బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకొని చనిపోయిన తండ్రి వేణు, కూతురు అపర్ణ కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ బుధవారం పరామర్శించారు. నిజామాబాద్ నగరంలో న్యాల్కల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న బాధితురాలు అనురాధ కుటుంబాన్ని కలిసి వారికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటాం అని భవిష్యత్ లోకూడా విధాలా ఆదుకుంటాం అని అన్నారు, ధన్ పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల వల్ల కుటుంబాలను చిన్న భిన్నం చేసుకోవద్దని, ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, 7వ కార్పొరేటర్ సుక్క మధు, బీజేపీ నాయకులు ప్రభాకర్,మల్లేష్ ఆనంద్, భాస్కర్,కొండా రఘు,ప్రతాప్, శ్రీనివాస్, అర్సపల్లి బాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

17వ డివిజన్ కార్పొరేటర్ మాయావర్ సవిత భర్త రాజు అనారోగ్య కారణంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గౌతమ్ నగర్‌లో పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికీ మనోధైర్యం చెప్పి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు గడ్డం రాజు, నాయకులు ప్రభాకర్, భాస్కర్, ఆనంద్, ఎస్ సి మోర్చా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

బీడీ పరిశ్రమపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఓమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీడీ పరిశ్రమపై జీఎస్టీని ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వై .ఓమయ్య అన్నారు. బుధవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న రాజస్థాన్ రాష్ట్రంలో జీఎస్టికి సంబంధించిన 55వ సమావేశం జరుగుతున్నందున సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. కోట్లాదిమంది కార్మికులు ఆధారపడిన చేతి వృత్తి పరిశ్రమ అయిన బీడీ ఇండస్ట్రీపైన కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవా లన్నారు. ఐదు శాతానికి మించి విధించరాదనిడిమాండ్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సిగరెట్, గుట్కాలపై జీఎస్టిని విధించాలని, కార్మికుల శ్రమపై ఆధారపడి నడుస్తున్న బీడీ పరిశ్రమపై మాత్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, ఉపాధ్యక్షులు టి. చక్రపాణి, నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, కొమురయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లను పెంచాలి

- నిరాహార దీక్షకు పిడిఎస్‌యూ మద్దతు
- ఉద్యోగ అవకాశాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి



నిరాహార దీక్షలో పాల్గొన్న పిడిఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వికలాంగుల పెన్షన్లను వెంటనే పెంచాలని చేస్తున్న నిరాహార దీక్ష కు పిడిఎస్‌యూ నాయకులు మద్దతు తెలిపారు. వికలాంగులకు పెన్షన్ నెలకు 4000 నుండి 6000 పెంచాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. వికలాంగులు రాష్ట్రంలో లక్షలాదిమంది ఉన్నారని వారిని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ఎన్నికల్లో హామీ మేరకు 6000 పెన్షన్ నెలకి ఇవ్వాలని, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత వికలాంగులకు ఇవ్వాలని, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, కళ్యాణ్,సాయి విహెచ్‌పిఎస్ నాయకులు బీరప్ప, చిట్టి కృష్ణవేణి,షేక్ సలీం, సాయిలు, రాథోడ్ తిర్మల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.500 బోనస్ అందరికీ ఇవ్వాలి



ప్రయివేటు వారికి ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-పోతంగల్

మండలకేంద్రంలో ప్రైవేట్ వ్యక్తులకు వరి ధాన్యం అమ్మిన రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని రైతులు బుధవారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భజరంగ్ మాట్లాడుతూ... వరి పంట కోసిన తర్వాత సరైన సమయంలో కాంటలు ప్రారంభం కాకపోవడం, వర్షాలు కురవడంతో రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇలాంటి రైతులను గుర్తించి, వారికి కూడా బోనస్ ఇవ్వాలని రైతులు కోరారు. కార్యక్రమంలో మోహన్, నాగభూషణం, భీంరావు, విజయ్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్షణికావేశంలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఐదవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నాగారంలోని ఒడ్డెర కాలనీకి చెందిన దండ్ల నగేష్(35) కొన్ని రోజులుగా మద్యానికి బానిసైన పనులకి వెళ్ళడం లేదు. దీంతో మంగళవారం కుటుంబ సభ్యులతో పనులకు వెళ్ళడం లేదని గొడవ జరిగినట్టు తెలుస్తోంది. దీంతో క్షణికావేశంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమస్యలుంటే తెలిపాలి

- పంచాయతీ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన కార్యదర్శి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించినట్లు ఎలాంటి సమస్యలు అయినా ఆయా కుటుంబాల వారు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని సరి చేస్తామని గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ తెలిపారు. కుటుంబ సర్వేలో తప్పిపోయిన వారు ఉంటే గాని, కొత్త కుటుంబాల వారు గ్రామపంచాయతీకి విచ్చేసి సరి చేసుకోవాలని ఆయన కోరారు.



పాఠశాలకు బీరువా వితరణ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని కన్నారెడ్డి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు చకిలం ప్రవీణ్ కుమార్ సుశీలమ్మ జ్ఞాపకార్థం బీరువా, పెన్నులు, పెన్సిల్స్ వితరణ చేపట్టారు. కార్యక్రమంలో దంపతులు ప్రవీణ్ సంతోష పేరుపల్లి సాయిబాబా, పడమటి దుర్గేష్ , శ్యామ్ రావు, బిక్షపతి , సాయిలు , గోపాల్, శ్రీధర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.


బీరువా అందజేత

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రపాడు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు వేగవంతం చేయాలని తూకంలో ఎలాంటి తేడాలు రావద్దన్నారు. ధాన్యానికి సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు ఉన్నారు.


కొనుగోలు కేంద్రలను పరిశీలిస్తున్న సింగిల్ విండో చైర్మన్

బాలలు తమ హక్కులను తెలుసుకోవాలి

నవతెలంగాణ-మద్నూర్

పిల్లలు తమ మనసులోని భావాలను ఇతరులతో పంచుకోవాలని, పలువురు వక్తలు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మద్నూర్‌లోని ప్రధాన పట్టణంలో గల తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉపాధ్యాయులు మాట్లాడారు. బాలలు తమ హక్కులను తెలుసుకోవాలని, విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ నందాల గంగా కిషోర్ అన్నారు. సంస్కృతభాషా ప్రచార సమితి, నిజామాబాదు, ఆదిలాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ పద్యకవి, వ్యాఖాత,సంస్కృతోపన్యాసకులు. ప్రధానవక్త బి వెంకట్ మాట్లాడుతూ బాలలు విచ్చుకునే పువ్వు లాంటివారని ప్రవహించే పావన నదివంటి వారని, ఏమి ఆశించకుండా తీయని ఫలాలను అందించే వృక్షాలలాంటివారని అన్నారు. బాలలు వారి హక్కులను చక్కగా తెలుసుకోవాలని వారి పసి హృదయాల్లో దాగివున్న భావాలను పెద్దవారికి తెలియజెప్పాలని వారిలో దాగిన సృజనాత్మకశక్తిని వెలికి తీయాలని సమాజంపట్ల మంచి భావాలను కలిగి ఉండాలని వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసముతో కలిగి ఉండాలని అన్నారు.

అలరించిన బాలల పరిరక్షణ ప్రమాణము

ఈ సందర్భంగా విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని, మొబైల్ కు దూరంగా ఉంటామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని, మంచి అలవాట్లను అలవరచుకొంటామని, పెద్దవారిని ప్రేమిస్తామని, బాలల పట్ల స్నేహపూర్వకంగా ఉంటామని, భారతీయతను కాపాడుతావని, ప్రపంచంపట్ల శాంతి స్వభావమును కలిగి ఉంటామని, బాలల హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞను సామూహికంగా చేశారు. అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బచ్చు సుమన్, తెలంగాణ గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి జాదవ్ గణేశ్, ఉపాధ్యాయులు- జి రాము, యల్ వేణుగోపాల్, కే సంతోష్, సమీనా మహమ్మదీ, 533 మంది పాఠశాల,కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



లింగంపేట్‌లో..

బాలల హక్కులను కాపాడే బాధ్యత అందరిది

లింగంపేట్: అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ఆయ పాఠశాలలలో బాలల హక్కుల దినోత్సవం నిర్వహించి పిల్లలకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. మోతే ఉన్నత పాఠశాలలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ కోఆర్డినేటర్ మురళీమోహన్ మాట్లాడుతూ బాల్యలు వివాహాలు బాల కార్మికులు బాలల అక్రమ రవాణా అరికట్టాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కేసులు తప్ప వారు బాలల హక్కులను కాలరాయ వద్దన్నారు. బాలల హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స పశువైద్య శిబిరము ఏర్పాటు చేశారు. పశుఘనాభివృద్ధి సంస్థ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 26 పశువులకు గర్భకోశ వ్యాధులకు మూడు కృత్రిమ గర్భాధారణ 8 సాధారణ చికిత్స 30 నట్టలనివారిణి మొత్తం 67 పశువులకు ఉచితంగా మందులు ఇచ్చినట్టు మండల పశువైద్యాధికారి ఏ రవి తెలిపారు. పాడి రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఈ చలికాలంలో గేదెలు ఎదకు వస్తాయి కావున సకాలంలో గుర్తించి అందుబాటులో ఉన్న గోపాల మిత్రుని ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే మంచి మేలు జాతి దూడలు పుడతాయని తెలిపారు. వాటి తల్లులు అధికంగా పాలు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు సురేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్రులు రమేష్ శివాజీ, సిబ్బంది గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ బుధవారం పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు అనంతరం హాజరు పట్టిక తో పాటు రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం విషయంపై తెలుసుకున్నారు. ఆయన వెంట వైద్యాధికారితో పాటు సిబ్బంది ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


లింగంపేట్: చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసినట్టు పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండలంలోని లింగంపేట్ అయ్యపల్లీ అయ్యప్పాండా ఎక్కపల్లి ఎక్క పల్లి తాండ పరమల తాండాలో11 లబ్దిదారులకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల డైరెక్టర్లు గోపాల్, ఫూల్ సింగ్, మండల యూత్ అధ్యక్షులు రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి సమన్వాయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య ,కౌడ రవి, జక్సాని రవి , సాయికుమార్, అశోక్ , లింగంపేట్ టౌన్ ప్రెసిడెంట్ ప్రసాద్ గౌడ్, బైరయ్య, కుమ్మరి రాజు గోపి గౌడ్ సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.


రామారెడ్డి: చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామారెడ్డి: పేదలు అనారోగ్యంతో, ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా నష్టపోవద్దని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందజేయడం అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రామారెడ్డి, కన్నాపూర్, రంగంపేట్ గ్రామాలల్లో రూ 4.5 లక్షల విలువ గల చెక్కులను బాధితులకు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, కాంగ్రెస్ నాయకులు నామాల రవి, తూర్పు రాజు, గోపి, రంజిత్, గణేష్, అంజిరెడ్డి, సుపాన్ రవి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వని ఈవోపై పీఎస్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-భిక్కనూర్

సమాచార హక్కు చట్టం ద్వారా ఆలయ అభివృద్ధి పనుల పై సమాచారం ఇవ్వని సిద్ధ రామేశ్వర ఆలయ ఈవో శ్రీధర్ పై పోలీస్ స్టేషన్ లో ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి రవీందర్ ఫిర్యాదు చేశారు. ఆర్టిఐ జిల్లా ప్రతినిధి రవీందర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పై పలు వివరాలు ఇవ్వాలంటూ దరఖాస్తు చేస్తె ఈవో శ్రీధర్ లిఖితపూర్వకంగా ఎలాంటి గుడి వివరాలు ఇవ్వరాదని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. ఆర్టిఐ జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పరిధికి సంబంధించి ఏ కార్యాలయం సమాచారం కోరవచ్చు అయినా సమాచారం ఇవ్వని అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో రాజు, రమేష్, తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

నవతెలంగాణ- భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పిడి నరసింహారెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఎర్త్ వాలంటీర్స్ గా నియమించి బాధ్యతలు అప్పగించారు . ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి పాఠశాలలో అతి పెద్ద వృక్షమైన సుమారు 70 సంవత్సరముల మామిడి చెట్టును పూజించారు. పర్యావరణం గురించి వృక్షాల యొక్క ఆవశ్యకత గురించి పిల్లలకు ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పించి ఇందులో భాగంగా మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డీటీవో ఆఫీస్‌లో లంచాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- టీపీటీఎఫ్


వినతిపత్రం అంజేస్తున్న టీపీటీఎఫ్ సభ్యులు

నవతెలంగాణ-సదాశివనగర్

డీటీవో ఆఫీసులో లంచాలు తీసుకున్న వారిపై చర్య తీసుకోవాలని టిపిటిఎఫ్ ప్రతినిధులు బుధవారం డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన వారి వద్ద డబ్బులు ఇస్తేనే వారి ఫైలు ముందుకు పోతుందని జిల్లా అధ్యక్షులు సీహెచ్అనిల్‌కుమార్ ఆరోపించారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన టీచర్ ఉద్యోగాలు పొందిన వారికి ఐడెంటి కార్డు ఇవ్వాలంటే వారి వద్ద కూడా డబ్బులు ఇస్తేనే కార్డు ఇస్తున్నట్లు ఆరోపించారు. లంచాలు తీసుకున్న వారిపై చర్యలు చేసుకోవాలని జిల్లా జిటిఓ అధికారికి కలెక్టర్ కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగం తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ సంయుక్తా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తంను డొనేట్ చేయాలని కోరారు. కాగా యువకులు స్పందించి భారీ సంఖ్యలో తమ బ్లడ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార వినోద్ , మండల బజరంగ్ దళ్ సంయోజక్ మంచి రంజిత్ , సహా సంయోజక్ బత్తిని పవన్ , కృష్ణ , విక్రం , సాయిబాబా, గొల్ల కృష్ణ యాదవ్ , హనుమ వినయ్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులు

సర్వేల్లో పొరపాట్లు రానీయొద్దు

విలేకరుల-విలేకరులబృందం

జుక్కల్: మండలంలోని కత్తల్ వాడి గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేను ఎంపీడీవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న అధికారులకు సర్వేలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండ సర్వే నిర్వహించాలని ఎంపీడీవో సర్వే అధికారులకు సూచించారు. అదేవిధంగా తాను సర్వే వివరాలను కచ్చితంగా ఎప్పటికప్పుడు పరిశీలించి తప్పొప్పులు జరగకుండా ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, తప్పులు జరిగితే శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

నాగిరెడ్డిపేట్: నాగిరెడ్డిపేట్ మండలంలోని కొనసాగుతున్న సమగ్ర సర్వేను బుధవారం రోజు ఎంపీడీవో ప్రభాకర్ చారి పరిశీలించారు. గోపాల్‌పేట్‌లో కొనసాగుతున్న సమగ్ర సర్వేలో ఎంపీడీవో ప్రభాకర్ చారి పాల్గొని సర్వే విరాలను నమోదు చేయించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ఉన్నారు.

లింగంపేట్: గ్రామాల్లో చేపడుతున్నటువంటి సమగ్ర కులగలను సర్వే సక్రమంగా నిర్వహించాలని ఎంపీ ఓ మలహరి సూచించారు. బుధవారం లింగంపేట్ మండలంలోని ముస్తాపురం ఎల్లారం లింగంపేట్ గ్రామాలలో చేపడుతున్నటువంటి కులగణ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన ఆర్థిక సర్వే సక్రమంగా నిర్వహించాలని ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల వివరాలను సర్వేపత్రంలో నమోదు చేయాలన్నారు. సర్వేలు తప్పులు లేకుండా చూడాలన్నారు. కుటుంబ యజమానిచ్చిన జీవరాలనే సర్వేలో నమోదు చేయాలన్నారు.

భిక్కనూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో భాగంగా మండలంలోని కాచాపూర్ లో మండల విద్యా వనరుల అధికారి, కాచాపూర్ గ్రామ సూపర్వైజర్ రాజా గంగారెడ్డి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో 99 శాతం సమగ్ర సర్వే పూర్తయిందని, సమగ్ర సర్వే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనుమ్యారేటర్స్ వైద్య సంపత్, నరేందర్, తదితరులు ఉన్నారు.


జుక్కల్: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో


పెద్దకోడప్‌గల్ లో..

మాజీ ఎమ్మెల్యే ఇంట్లో సర్వే

పెద్దకొడప్‌గల్: సోషల్ ఎకనామిక్ సర్వేలో భాగంగా బుధవారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారం ఇంట్లో సర్వే నిర్వహించినట్టు జీపీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే వివరాలను నమోదు చేయడం జరిగిందని స్థిరాస్తులు, చరాస్తులు తదితర సమాచారాన్ని మొత్తం ఆయన తెలియజేసినట్టు తెలిపారు.

లగచర్ల, రోటిబండ తండాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-గాంధారి

లగచర్ల, రోటిబండ తండాల సందర్శనకు వెళు_న్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ప్రేమ్ నాయక్ మాట్లాడుతూ ప్రైవేటు ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలపై ప్రభుత్వం పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా గత వారం రోజులుగా కొనసాగుతున్న రైతులపై ముఖ్యంగా లంబాడీలపై పెట్టిన అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ గిరిజన విద్యార్థి సంఘం బంజారా సేవా సంఘం కమిటీ ప్రతినిధుల బృందం గ్రామ సందర్శనకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. వారం రోజులుగా పోలీసు గుప్పెట్లో బిక్కుబిక్కుమని ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్న లంబాడి ప్రజలకు మద్దతుగా వారికి భరోసా కల్పిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడానికి వెళ్ళి వారి భూములను రక్షించుకుందాం అని బయలుదేరుతున్న తమను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. కామారెడ్డి జిల్లా నాయకులూ ప్రేమ్ నాయక్, దేవి సింగ్ రాథోడ్, నరేందర్ నాయక్, ఇండల్ రావును పోలీసులు అరెస్టుచేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.


అరెస్టు చెస్తున్న పోలీస్‌లు

కాలభైరవస్వామి జన్మదిన వేడుకలు షురూ

- 5 రోజులు అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు
- సందర్శకుల కోసం ఏర్పాట్లను పూర్తిచేసిన ఆలయ కమిటీ


ముస్తాబయిన ఆలయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లి (రామారెడ్డి) లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు బుధవారం గణపతిపూజతో ప్రారంభమయ్యింది. నేడు మధ్యాహ్నం బద్దిపచమ్మకు బోనాలతో నైవేద్యం, శుక్రవారం సాయంత్రం 6 గంటలకు లక్షదీపార్చన, సాయంత్రం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, శనివారం సంతతాభిషేకం, ధ్వజారోహణము, డోలారోహణము (తోట్లే జన్మదినం), అన్నదానం, ఎడ్లబండ్ల ఊరేగింపు, పల్లకి సేవ, ఒగ్గు కథ, రథోత్సవము నిర్వహించనున్నారు. చివరి రోజు ఆదివారం దక్షయజ్ఞముతో వేడుకల ముగియనున్నాయి. వేడుకలకు వివిధ జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి సందర్శకులు పాల్గొననున్నారు. భక్తుల సహకారంతో సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ ఈవో ప్రభు తెలిపారు. వేడుకల్లో భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

71 అఖిలభారత సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-భిక్కనూరు



మండలంలోని జంగంపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధ రాములు అధ్యక్షతన 71వ అఖిలభారత సహకార వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపల్ డాక్టర్ భూక్య వెంకన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పేదరికాన్ని తగ్గించే మార్గాలు అసమానతలు సుసంపన్నమైన సాంస్కృతిక వ్యవస్థ బలోపేతం చేయడానికి సహకార వ్యవస్థ కీలకం అన్నారు. వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అంశంపై వివరించారు. సహకార సంఘాల సభ్యులకు అందరిని సురక్షిత పంటల సాగు కొరకు ప్రయత్నం చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులతో అవగాహన సదస్సులు పంటల దిగుబడి మార్కెటింగ్ పంటల ప్రోత్సాహం భూసార పరీక్షలు మొదలు వాటిని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సవిత, డైరెక్టర్లు, సెక్రెటరీ ఎం రమేష్, యాదవ్, రైతులు, తదితరులు ఉన్నారు.

వరిగడ్డిని ఆలయ కోడెల దూడలకు అందించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

రైతులు వరిగడ్డిని మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా అందించాలని ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి రైతులను కోరారు. బుధవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆలయంలో ఉన్న కోడెలకు ఒక ట్రాక్టర్ గడ్డిని వితరణగా చేశారు. ఈ సందర్భంగా గడ్డి విరాళ దాతను ఆలయ కమిటీ తరఫున శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందినబత్తుల వెంకటేష్ ఎన్నికైనట్టు నాయకులు బుధవారం తెలిపారు. భవన కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఆయిలన్న కామారెడ్డి జిల్లా భవన కార్మిక సంఘం అధ్యక్షుడు పయ్యావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్టు తెలిపారు.

బీసిల సమరభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఈనెల 25వ తారీకు నాడు హైదరాబాదులో జరిగే బీసీల సమరభేరి గోడ ప్రతులను ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ బీసీ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ మాట్లాడుతూ ఈ నెల 25 న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బీసీల సమరభేరి కార్యక్రమం ఉందని భారీ సంఖ్యలో బీసీలు అందరు కదిలి రావాలని బీసీల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు కురుమ సాయిబాబా, పోచయ్య, గాదె తిరుపతి , మర్రి బాలయ్య, వెంకటేశం తదితరలు పాల్గొన్నారు.

పొలాల రోడ్లకు మొరం పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడు బిలోలి గ్రామంలో పంట పొలాలకు వెళ్లే రోడ్లను మరమ్మత్తులు చేయాలన్న తలంపుతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబీన్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం బిలోలి గ్రామంలోని పంట పొలాలకు వెళ్లే రోడ్లపై మొరం పనులను చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిచిన్న కాంగ్రెస్ నాయకులు

వాగ్దేవి పాఠశాలలో డయాబెటిస్ క్యాంప్

నవతెలంగాణ-ఎడపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో బుధవారం వాగ్దేవి స్కూల్‌లో డయాబెటిస్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో సుమారు 30, నుంచి 40 మంది వరకు వ్యక్తులకు డయాబెటిక్ టెస్ట్ పరీక్షలు నిర్వాహించారు కార్యక్రమంలో జి.టి కోఆర్డినేటర్ సూర్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షులు లయన్ మనోజ్ కుమార్, సెక్రెటరీ రాకేష్ వర్మ, ట్రెజరర్ గంగారెడ్డి, పుష్పలత, డిసి మెర్సీ, లయన్ శంకర్, లయన్ కాశీనాథ్, కదం ప్రకాష్ రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న దాక్టర్లు

డాటా ఎంట్రీలో తప్పులకు చోటు ఇవ్వొద్దు

- 'డేటా ఎంట్రీ' ఆపరేటర్లకు అవగాహన



కమ్మర్‌పల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ముప్కాల్

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పత్రాల డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు చోటు ఇవ్వద్దని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 21 నుండి 27 వరకు వారం రోజుల్లో డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా డాటా ఎంట్రీ పూర్తయ్యేందుకు ఆపరేటర్లు సహకరించాలని కోరారు. అనంతరం ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష్, అరవింద్ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఉదయం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 'డేటా ఎంట్రీ' ఆపరేటర్ లకు అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీవో గౌస్ మోహినోద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి స్రవంతి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఆయా గ్రామాల పంచాయతి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



బాల్కొండ: మాట్లాడుతున్న ఎంపీడీవో

బాల్కొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేలో ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లచే డేట ఎంట్రీపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. కుల గణన సర్వేలో నమోదు చేసిన కుటుంబాల వివరాలను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా కంప్యూటర్లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించామని అన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ డి. రమణ, కంప్యూటర్ ఆపరేటర్లు అశోక్, శ్రీనివాస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

గల్ఫ్‌లో రాంపూర్ వాసి అనుమానాస్పద మృతి

మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బాధిత కుటుంబీకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలం లోని రాంపూర్ గ్రామానికి చెందిన గంట చిన్న ముత్తెన్న (56) వారం రోజుల క్రితం ఖత్తర్ లో అనుమానాస్పదంగా మరణించినట్లు కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక" అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడును కలిసి చిన్న ముత్తన్న మృతదేహాన్ని తొందరగా ఇండియాకు రప్పించాల్సిందిగా వినతి పత్రం సమర్పించారు. 16 సంవత్సరాలుగా గల్ఫ్ దేశాలకు వెళ్తున్న చిన్న ముత్తెన్న సంవత్సరం క్రితం ఖత్తర్‌కు వెళ్లి అక్కడ ఒక షేక్ దగ్గర ఇంటి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. యజమానితో ఏవో గొడవలు జరిగి డ్యూటీ కి దూరంగా ఉంటున్న క్రమంలో అనుమానాస్పదంగా మరణించినట్లు తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కోటపాటిని కలిసిన వెంటనే "ఖత్తర్ లోని" తెలంగాణ గల్ఫ్ సమితి" ముఖ్య నాయకుడు శంకర్ గౌడ్‌ను సంప్రదించి చిన్నముత్తెన మృతదేహాన్ని త్వరగా ఇంటికి పంపడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అభ్యర్థించారు. ఇక్కడి నుండి పంపవలసిన నోటరీ, అథరైజేషన్ పత్రాలు పంపించారు. మృతదేహాన్ని తెప్పించుకోవడానికి అయ్యే ఖర్చు భరించే స్థితిలో కుటుంబ సభ్యులు లేరు కాబట్టి అక్కడి ఇండియన్ ఎంబసి నుండి మంజూరు చేయించి శవాన్ని పంపాల్సిందిగా శంకర్‌గౌడ్‌ను కోరారు. అక్కడి తెలంగాణ సంఘాల నుండి చందా రూపంలో జమ చేసి పంపాల్సిందిగా కోటపాటి కోరారు. త్వరలో మృతదేహాన్ని ఇండియాకు పంపడానికి శంకర్‌గౌడ్ హామీ ఇచ్చారని కోటపాటి తెలిపారు. ఈ సందర్భంగా చిన్న ముత్తెన్న కొడుకు సందీప్ వారి బంధువులు కోటపాటిని కలిసిన వారిలో ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 వాలీబాల్‌లో గాంధారి మండలంలోని పెట్ సంగం విద్యార్థుల ప్రతిభ చాటినట్టు వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్‌రాథోడ్ బుధవారం తెలిపారు. ఈ నెల 16 నుండి మెదక్ జిల్లా చేగుంట మోడల్ స్కూల్ లో జరిగిన పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరుపున పోటీ పడిన వీరు వరుస విజయాలతో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభచాటిన క్రీడాకారినిలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కుమారా స్వామి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

కేసీఆర్‌ను టచ్‌చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

- హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలా..?
- కాంగ్రెసోళ్ళను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి
- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే కేసీఆర్‌ను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే అవుతుందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడారు. మూసి నది ప్రక్షాళనకు బదులు రైతులకు రుణమాఫీ చేయాలని, ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నపుడు వరంగల్ సభలో రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి, అదే వరంగల్‌లో ముఖ్యమంత్రిగా విజయోత్సవ సభలు ఎలా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. రైతులకు తొమ్మిది హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేసిన పాపాన పోలేదని గుర్తు చేశారు. ప్రస్టేషన్‌లో ముఖ్యమంత్రి ఏదేదో మాట్లాడుతున్నారని, మహారాష్ట్రలో సైతం అబద్ధపు ప్రచారాలు చేసి ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారన్నారు. ఫాదర్ ఆఫ్ ద లయ్యర్‌గా రేవంత్ రెడ్డి మిగిలిపోయారని ఆయన ఎద్దేవాచేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించకుంటే ముఖ్యమంత్రిగా పదవి అనుభవించే వాడివా అని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్ల తెలంగాణలో లేకుండా చేస్తానని మాట్లాడుతున్నాడని, కెసిఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రమంతా అల్లకల్లోలం అవుతుందని అన్నారు. 20 సంవత్సరాలు పోరాటం చేసి చావు నోట్ల తల పెట్టి తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ దని, తెలంగాణకు కేసీఆర్ వటవృక్షమని ఆయన వెంట్రుక కూడా పీకలేవని ఆయన ఘాటుగా హెచ్చరించారు. కేసీఆర్ ను టచ్ చేయడం మీ గురువు చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్. రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలతోనే కాలేదని నీతో ఎలా అవుతుందని, పనికిరాని పంథాలతో సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో రైతు భరోసా, రుణమాఫీ, పది రకాల పంటలకు మద్దతు ధర ఎటు పోయిందని ప్రశ్నించారు. మీ పాలన ఇదే మాదిరిగా కొనసాగితే కాంగ్రెసోళ్ళను ప్రజలు తన్ని తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ పురోగతి సాధించిందని, రేవంత్ రెడ్డి పాలనలో అధోగతి పాలవుతుందని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది. కాంగ్రెస్ సర్కారు కు పోలీసుల వత్తాసు పలుకుతున్నారు. లగచర్ల లో గిరిజన మహిళలను చిత్ర హింసలు పెడుతున్నారని, నిజామాబాద్ నగర మేయర్ భర్త పై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, అరాచక చర్యలు ఆపకపోతే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లాలో తిరగలేడని అన్నారు. కాంగ్రెస కు కొమ్ము కాస్తున్న పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం...వచ్చేది కేసీఆర్ రాజ్యమేనని, ఒక్కొక్కరి భరతం పడతామని, బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజామాబాద్ ప్రథమ పౌరురాలు నీతూ కిరణ్ భర్త కు రక్షణ లేదని, ఇక ప్రజల పరిస్థితి వేరే చెప్పనక్కర లేదని అన్నారు. పట్టపగలే బీఆర్ఎస్ నాయకుల మీద దాడులు చేస్తున్నారంటే కాంగ్రెస్ నాయకుల సపోర్టే కారణమన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పిసిసి ప్రెసిడెంట్ ఉన్న జిల్లాలో ప్రజలకు రక్షణ లేదని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు సిర్పరాజు, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ శంకర్, సుజిత్ సింగ్ ఠాగూర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి

మహేష్‌కుమార్ గౌడ్‌తో కాదు.. మాతో మాట్లాడు

- రాజీనామా నువ్వు చేస్తావో.. మేము చేస్తామో..
- బాల్కొండ ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సవాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

గతంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు ముందుగా కేసిఆర్, ప్రశాంత్ రెడ్డి రాజీనామా చేయాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు పథకాల అమలుపైన చేస్తున్నారని, జిల్లా అధ్యక్షునిగా పథకాల అమలుపై చర్చకు సిద్ధంగా ఉన్నానని, బీఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చిందో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరంలోని ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చిందో అనే దాని పైన చర్చకు సిద్ధంగా ఉన్నానని, ప్రశాంత్ రెడ్డి స్థలాన్ని సమయాన్ని నిర్ణయించి సిద్ధంగా ఉండాలని ప్రశాంత్‌రెడ్డికి ప్రతిసవాల్ విసిరారు. పత్రిక సమావేశాలలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ప్రశాంత్ రెడ్డికి మంచిది కాదని హితవు పలికారు. 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు ముందుగా ప్రశాంత్ రెడ్డి రాజీనామా చేయాలని, ఆ తర్వాతే తమ నాయకులపై మాట్లాడాలని అన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇవ్వలేదని, 12శాతం రిజర్వేషన్ చేయలేదని, డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని, లెక్కలేనన్ని హామీలు ఇచ్చి తుంగలో తొక్కిన వ్యక్తులు బీఆర్ఎస్ నాయకులని దుయ్యబట్టారు. ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 80 శాతం హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం, రెండు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీని ఐదు లక్షలు చేస్తామని చెప్పి పది లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా 30 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్యాంకుల ద్వారా వచ్చిన 18వేల కోట్ల బకాయిలను ఏకకాలంలో పూర్తి చేసిందని, మిగిలిన 12 వేల కోట్ల రూపాయలను రెండు లక్షలపైచిలుకు ఉన్నవారికి రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంవత్సరకాలంలో 50వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులు, కల్యాణ లక్ష్మి బిల్లులు, సీఎంఆర్ అప్లికేషన్లను పెండింగ్లో పెట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేస్తూనే ప్రస్తుతం వస్తున్న వాటికి కూడా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాల్కొండ నియోజకవర్గంలో పంచుతున్న ప్రశాంత్ రెడ్డికి కండ్లు కనిపించడం లేదా అని మానాల మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్లకు గుట్టలకు గ్రామాలలో వెంచర్లుగా మారిన భూములకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, వాటిని సరి చేయడానికి సమయం పడుతుంది కావున రైతుబంధు ఇవ్వడానికి ఆలస్యం అవుతుందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలో, జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీపై మాట్లాడితే ప్రశాంత్ రెడ్డికి తెలివిలేదనేది బయటపడిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలపై మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడితే దానిని తప్పుగా అర్థం చేసుకొని రాజీనామా చేస్తానని చెప్పిన ప్రశాంత్‌రెడ్డి తమ ప్రభుత్వ హయాంలో 10సంవత్సరాల్లో పథకాలు అమలు చేయనందుకు ముందుగా రాజీనామా చేయాలని తెలిపారు. సర్పంచుల బిల్లులు ఆలస్యం కావడానికి వారు నష్టాల్లోకి వెళ్లడానికి కారణం బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల బిల్లులను పెండింగ్లో పెట్టడమే అని. ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యపై స్పందించిన తీరు చూస్తుంటే హత్య చేసిన వారే సానుభూతి తెలపడం మాదిరిగా ఉంది అని మనల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలో ఎవరైతే తమ భూములు కబ్జాకు గురయ్యాయో వారు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి మాకు కాపీ ఇస్తే కబ్జాల వెనుక ఎవరు ఉన్న ప్రజలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారులకు సూచనలు ఇస్తుందని అన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, నగర కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, కార్పోరేటర్ రోహిత్, జిల్లా ఫిషర్ మెన్సన్ అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రూ.లక్ష 25వేల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలం లోని కోనసముందర్ గ్రామానికి చెందిన సత్యగంగు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.లక్ష 25 వేల ఎల్ఓసి పత్రాన్ని బుధవారం అందజేశారు. సత్య గంగు అనారోగ్యంతో బాధపడుతూ హైదరబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య ఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.లక్షా 25 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి పత్రాన్ని యువసేన నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కు లబ్దిదారు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



ఎల్ఓసి అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామ పరిరక్షణ సమితి సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలకేంద్రానికి చెందిన కోటగిరి రాజు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నిషిత గ్రూప్ ఇండస్ట్రీ చైర్మన్, బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ తనవంతు సాయంగా బాధిత కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. 'గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి డబ్బులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' సలహాదారులు టి.సాయన్న, గద్దల గంగారాం, సహాయ కార్యదర్శిలుగా కట్ట మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జక్కుల రాము, గద్దల రమేష్, ఓజా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే ప్రభుత్వ పతనం ఖాయం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో అత్యధిక ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడకుండా సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ అన్నారు. బుధవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, ఇంజం వెంకటస్వామి మాదిఇ మాట్లాడుతూ.. 1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని, కనుక ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందన్నారు. దాన్ని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ డీఎస్‌ఏలోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించే చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెళ్ళా పోశెట్టి మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మణికొల్ల గంగాధర్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, సత్తెక, లక్ష్మి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు పద్మ, సావిత్రి, సుధ, టౌన్ అధ్యక్షులు మహేష్, బట్టు వెంకట రాములు, బట్టు రమేష్, నాగరాజు, లావణ్య, ఎంఎస్‌పి జిల్లా నాయకులు సూర్య అశోక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ

జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన ఎంఈవో



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవొ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌లోగల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన్ మండల విద్యాధికారి నాగయ్య ఉపాధ్యాయుల బోధన తీరును ఆకస్మికంగా పరిశీలించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ ను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేశారు. నాస్ పరీక్ష పేపర్లను పరిశీలించి విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరిఫోద్దీన్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది

దండు శేఖర్‌ను ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్


రెండు రోజుల క్రితం నగర మేయర్ భర్త దండు శేఖర్‌పై జరిగిన హత్యయత్నం దాడి ఘటన విషయమై మేయర్ దండు నీతూ కిరణ్‌ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోన్‌లో పరామర్శించారు. అధైర్య పడవద్దని.. మీకు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యంచెప్పినట్టు తెలిపారు.

నిజామాబాద్ నగర మేయర్ భర్త దండు శేఖర్‌ను ఆసుపత్రిలో నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు నిజామాబాద్ జిల్లాలో పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

తాత్కాలిక చెక్‌పోస్టు దహనం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో నెల రోజుల క్రితం, ప్రభుత్వం వారు ఇసుక అక్రమ రవాణా అరికటేందుకు చెకపోస్ట్ కొడిచెర్ల శివారులో సిర్పూర్ వైపు వేశారు. చెక్‌పోస్టు గుడిసెను ఈనెల 18న గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి కాల్చి వేసినట్టు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. కొడిచర్ల శివారు నుండి సిరిపూర్ వైపు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వ్యక్తులు, ఈ గుడిసెను కాల్చివేశారని అనుమానిస్తున్నామన్నారు. లింబూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై అనుమానం ఉన్నట్టు తహసీల్దార్ తెలిపిన మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.



కాలిపోయిన గుడిసె

కొనుగోలు సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ సింగిల్ విండో పరిధిలోగల పడకల్ గ్రామంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సన్న రకం వడ్లను ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దేవిక సమాధానమిస్తూ సన్న రకం వడ్లు ఎక్కువ శాతం కొనుగోలు సెంటర్ మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారని వివరించారు. ఆయన వెంట జిల్లా అధికారులు, మండల వ్యవసాయ అధికారి దేవిక, అర్గుల్ సింగిల్ విండో కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి సుభాష్య, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞానం పెంచుకోవచ్చు

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలో డిజిటల్ లైబ్రరీ అవసరమని, జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం గ్రంథాలయాలు ఎంతో ఉపయోగ పడతాయని కలెక్టర్ రాజీవ్ హనుమంతు అన్నారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. జిల్లాలో మూడు ప్రాంతాల్లో పోచంపాడ్, నందిపెట్, సిరికొండలో గ్రంథాలయ భవనం కోసం స్థల సేకరణ చేస్తున్నారని అన్నారు. అంతరెడ్డి రాజారెడ్డి చైర్మన్ అయ్యాక పలుమార్లు గ్రంథాలయాల సమస్యలపై, అభ్యర్థులకు బుక్స్, భోజన సదుపాయ విషయమై అడిగారని, వాటి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. డిల్లీ, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో సివిల్స్ పోటీ పరీక్షలకు ఒక్కో విధమైన ప్రిపరేషన్ ఉంటుందని, డిజిటల్ గ్రంథాలయాలను ప్రస్తుతం ఎక్కువగా వినియోగించుకుంటారన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నేషనల్ లెవెల్‌లో ఉన్న సౌకర్యాలు ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రరీలోనే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చాల రకాల పబ్లిషర్స్ పుస్తకాలు, లైబ్రరీలో అందుబాటులో ఉంటాయని, డబ్బు ఖర్చుతోపాటు సమయం వృధా కాకుండా ఎంతో ఉపయోగపడతుందని అన్నారు. జిల్లాలో డిజిటల్ లైబ్రరీ ఎంతో అవసరం ఉంది అని, లైబ్రెరిలో మెంబర్ షిప్ తీసుకుంటే అన్ని రకాల పుస్తకాలు చదువుకునే అవకాశం ఉంటుందని, అప్పట్లో పోటీ పరీక్షలకు గ్రంథాలయాల్లోనే చదివి ఉద్యోగాలు సాధించే వారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- సకాలంలో డబ్బులు పడుతున్నట్టు డిసిఓ రామ్మోహన్ వెల్లడి



మాట్లాడుతున్న డీసీఓ రామ్మోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

వడ్ల కొనుగోలు అయినా మూడు నాలుగు రోజులలో డబ్బులు రైతుల అకౌంట్లో పడటంతో జిల్లాలోని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కామారెడ్డి జిల్లా డిసిఓ రామ్మోహన్ అన్నారు. బుధవారం జిల్లాలోని రాజంపేట మండలం కొండాపూర్ సొసైటీ పరిధిలోని కొండాపూర్ ఎల్లారెడ్డిపల్లి, సిద్ధాపూర్ సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. వడ్లను తేమ శాతం చూసి కొనుగోలను వేగవంతం చేయాలని సొసైటీ కార్యదర్శులకు సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు కొద్దిగా ఆలస్యమైనా గత సంవత్సరం ఈ సమయానికి కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువగానే కొనుగోలు చేసినట్టు తెలిపారు. దాంతో పాటు డబ్బులను సైతం వేస్తున్నట్టు తెలిపారు. సన్నం వడ్లకు బోనస్ సైతం ఇప్పటివరకు 50 శాతం వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి వీడీసీ చేయూత



విరాళం అందజేస్తున్న వీడీసీ సభ్యులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి చేయూతనందించాలనే ఉద్దేశంతో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో బుధవారం వీడీసీ నాయకులు 13వేల రూపాయలను విరాళంగా హెచ్ఎం దాసరి ధన్‌రాజ్‌కు అందించారు. పాఠశాలల అభివృద్ధి ఉపాధ్యాయులతోపాటు గ్రామాభివృద్ధి కమిటీలు సైతం బాధ్యత తీసుకున్నపుడే సాధ్యం అవుతుందని హెచ్ఎం ధన్ రాజ్ అన్నారు. గ్రామస్తులు సైతం పాఠశాలల అభివృద్ధిలో తమ పాత్రను గుర్తించి బోధన్ మండలంలోని తగ్గెల్లి పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. విరాళాన్ని అందజేసిన గ్రామాభివృద్ధి కమిటీకి ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పిల్లల హాజరు పర్యవేక్షించాలి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

సీడీపీవోలు క్షేత్ర స్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల హాజరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీడీపీఓలు, సూపర్వైజర్ లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు సక్రమంగా ఆన్ లైన్లో నమోదుచేయాలని, సిడీపీఓ లు ఫీల్డ్ విజిట్ చేసి పిల్లల హాజరు శాతం పరిశీలించాలని తెలిపారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన పక్షంలో న్యూట్రీషియన్ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు బాలామృతమ్, మురుకులు, పాలు, గుడ్లు తదితర పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ భవన నిర్మాణ పనులను సిడిపిఒ లు పరిశీలించాలని తెలిపారు. భవన నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లా కార్యాలయంలో సిబ్బంది చేస్తున్న పనులపై సమీక్షించారు. బయో మెట్రిక్ హాజరు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ లు దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, డిప్యూటీ ఈఈ లు, సిడిపిఒ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మేయర్ భర్తపై దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

- నుడా చైర్మన్ కేశవేణు
- దాడి ఘటనను ఖండస్తున్నట్టు వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మేయర్ భర్త దండు శేఖర్‌పై దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని నుడా చైర్మన్ కేశ వేణు తెలిపారు. ఈ మేరకు బుధవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశ వేణు ఇటీవల మేయర్ భర్త శేఖర్‌పై జరిగిన సంఘటన గురించి మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో జరిగిన మేయర్ భర్త శేఖర్ కు జరిగిన సంఘటనకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, అది కేవలం భూ వివాదాలతో జరిగిన ఘటన అని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన భూములను మేయర్ భర్త శేఖర్ కబ్జా చేశాడనే ఉద్రేకంతో రసూల్ అనే వ్యక్తి మేయర్ భర్తపై దాడికి పూనుకున్నాడని అన్నారు. నిజానికి రసూల్ కు కాంగ్రెస్ పార్టీకి అసలు సంబంధమే లేదని, వాస్తవానికి రసూల్ అనే వ్యక్తి శేఖర్ అనుచరుడని, కేవలం భూ వివాదం విషయంలో కోపంతో శేఖర్ పై దాడి చేశారని ప్రజాప్రతినిధులు గాని స్థానిక ఎమ్మెల్యే గాని మాట్లాడే ముందు ఒక్కసారి విషయాలను గమనించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం వారికి తగదని వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని కేశ వేణు అన్నారు.



మాట్లాడుతున్న కేశవేణు

ఉమ్మడి జిల్లాల హాకీజట్ల ఎంపికలు



నవతెలంగాణ-ఆర్మూర్

డిస్ట్రిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రవికుమార్ సూచనల మేరకు , ఉమ్మడి జిల్లాల ఎస్‌జిఎఫ్ అండర్-19 బాలురు , బాలికల హాకీ జట్లు బుధవారం మినీ స్టేడియంలో ఎంపిక చేశారు. ఈ ఎంపికలో 35 మంది అమ్మాయిలు 40 మంది అబ్బాయిలు పాల్గొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 18 మందితో కూడిన జట్టును ఎంపిక చేయడం జరిగిందని జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను సడక్ నాగేష్ ఫిజికల్ డైరెక్టర్ తొంపల్లి, దండుగుల చిన్నయ్య ఫిజికల్ డైరెక్టర్ పల్లికొండ నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెలాఖరులో నల్గొండ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టవర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధనపాల్ సదన్ (డెంటిస్ట్ డాక్టర్) విచ్చేసి క్రీడలతో పాటు చదువు కూడా ముఖ్యమని, మున్ముందు నీట్ పరీక్షల్లో ఈ సర్టిఫికెట్స్ ప్రాముఖ్యత గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ ట్రెజరర్ పింజ సురేందర్, కత్తి శీను, గంగాధర్, సంతోష్ రెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-రామారెడ్డి

విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడిన రైతు చికిత్స పొందుతూ పరిస్థితి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన బండ కింది (కుమ్మరి) నారాయణ(60) ఈనెల 12వ తేదీన పొలానికి వెళ్తుండగా లెంకల నారాయణ పొలం వద్ద ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ నరేష్ తెలిపారు.

బోధన్ సబ్‌కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ డివిజన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగ బోధన్ లయన్స్ హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జరిగిన కార్యక్రమాలను వివరించారు. అత్యధికంగా ఈ సంవత్సరం 2569 యూనిట్లు బ్లడ్ ను సేకరించినట్టు తెలిపారు. అలాగే 1004మంది తల సేమియా వ్యాధి గ్రస్థులకు ఉచితంగా బ్లడ్, వారి చికిత్సకు అవసరమయిన మందులను అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా బోధన్ సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాల వివరించారు. అనంతరం ఏసిపి శ్రీనివాస్, ఎమ్మార్వో విటల్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ అధ్యక్షులు బసవేశ్వర రావు, జిల్లా కోశాధికారి కరిపె రవీందర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌తోట రాజశేఖర్, కొడాలి కిషోర్, శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సూర్యనారాయణ, బోధన్ డివిజన్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

న్యాయశాఖకు ఓల్డ్ విద్యాశాఖ స్థలం కేటాయించండి

- శాసనసభ్యునికి న్యాయవాదుల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా న్యాయవ్యవస్థ కార్యాలయాల అవసరాలరీత్యా ఓల్డ్ విద్యాశాఖ ఖాళీ స్థలాన్ని కేటాయించాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు ఎమ్. సుదర్శన్ రెడ్డి, ఆశా నారాయణ, జీపిఎస్ ప్రభాకర్ రెడ్డి, శ్యామ్ బాబుతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.జిల్లాకోర్టు ప్రాంగణంలో కోర్టుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిందని జగన్ వివరించారు. మోటారు వాహనాల పార్కింగ్‌కు ప్రస్తుత జిల్లాకోర్టు ఆవరణ సరిపోక కోర్టు బయట మోటారు వాహనాలను నిలపడం మూలంగా అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. జిల్లాకోర్టుకు అవరణకు ఆనుకుని ఉన్న ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ ఖాళీ స్థలం జిల్లా న్యాయవ్యవస్థ అవసరాలకు అనువుగా ఉంటుందని ఆయన అన్నారు. సదరు రెండు ఎకరాల స్థలాన్ని న్యాయవ్యవస్థ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే విధంగా సహకరించాలని జగన్ విన్నవించారు. వినతిపత్రాన్ని చదివిన శాసనసభ్యులు భూపతి రెడ్డి న్యాయవాదులు, న్యాయమూర్తులు, న్యాయశాఖ సిబ్బంది విశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్నందున తాను సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు.



వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ముప్కాల్

మండలంలోని నర్సాపూర్, కొనసముందర్, బషీరాబాద్ గ్రామాల్లో బుధవారం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సునీల్ కుమార్ కృషితో ప్రభుత్వం మూడు గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం చెక్కులను మంజూరు చేయించారన్నారు. ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సునీల్ కుమార్ కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, నర్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోడెండ్ల సంజీవ్, కొనసముందర్ కాంగ్రెస్ అధ్యక్షులు జైడి శ్రీనివాస్, బషీరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాముల మురళి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దరిపెల్లి రాకేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, సుధాకర్, సతీష్, భూమారెడ్డి, సందీప్, దేవేందర్, భూమేష్, మోహన్, ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్

నల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం గ్రామానికి చెందిన బాధిత లబ్ధిదారుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బి.గంగాధర్, కార్యకర్తలు బి.శ్రీనివాస్ బి.చిన్న గంగాధర్, పతాని చిన్న గంగాధర్, ప్రవీణ్, బొంబాయి రాజ్, గడ్డం రణధీర్, గొల్ల రాజేశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు..

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర జేబీ స్పోర్ట్ షాప్ ముందు ఒక గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. మేస్త్రి పని చేసే వ్యక్తి గ కనపడుతున్నాడని, ఈయన సమాచారం ఎవరికైనా తెలిస్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ నందు సంప్రదించాలన్నారు. 8712659714 స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తా

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్

సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని, విడుతల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. టిఎన్జీవో సభ్యత్వ నమోదులో భాగంగా బుధవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించి, టీఎన్జీవో జిల్లా కార్యాలయం నందు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా తెలిపారు., టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పట్టణ యూనిట్ పక్షాన, వివిధ శాఖల పక్షాన , శాలువాతో ఘనంగా సన్మానించి, పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కోశాధికారి టి దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, గంగా కిషన్, జాఫర్ హుస్సేన్, అతిక్ హుస్సేన్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, వనమాల సుధాకర్ టీఎన్జీవో యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు షికారి రాజు, గోవర్ధన స్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీ శశికాంత్ రెడ్డి, వివిధ శాఖల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

